చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ

- బీఆర్ఎస్ సభ విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలి
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఏప్రిల్ 25: వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విశేషంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని అన్నిడివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్లలో చౌరస్తాలు, బస్తీల్లో గులాబీ తోరణాలతో సుందరంగా అలంకరించాలన్నారు. పార్టీ పతాకాలను ఆవిష్కరించాలని చెప్పారు. ఇందు కోసం ప్రతి డివిజన్‌కు పది బస్సులను కేటాయించామని తెలిపారు. ముఖ్యంగా సీనియర్ నాయకులు పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను ప్రతి బూత్ నుంచి తరలించేందుకు కృషి చేయాలని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జయసింహ, ఎడ్ల హరిబాబుయాదవ్, సీనియర్ నాయకులు పెంటారెడ్డి, రెబ్బరామారావు, డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, ముడారపు రాకేష్‌కుమార్, శంకర్‌ముదిరాజ్, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకుడు సుధాకర్‌గుప్తా, బింగి నవీన్, శ్రీనివాస్‌గుప్తా, దీన్‌దయాల్‌రెడ్డి, మాధవ్, శివముదిరాజ్, ముఠా నరేష్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, జహంగీర్, బల్లాప్రశాంత్, మోజెస్, మాదవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలి రావాలి: గజ్జెల నాగేష్

బొల్లారం: సభను జయప్రదం చేయాలని కంటోన్మెంట్ రెండో వార్డులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యములో ముఖ్యనాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారీ జన సమీకరణతో సిల్వర్ జుబ్లీ వేడుకలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం టీఎన్ శ్రీనివాస్‌తో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు కుమార్, ధనరాజ్, దేవులపల్లి శ్రీనివాస్, శ్యామ్‌రెడ్డి, దేవరాజ్, జంగిల్ రాజు, ప్రకాష్, మల్లేష్, పొన్నాల బాబు, నరసింహ, యాదగిరి, కుమార్ గౌడ్, మహేష్, రవి, గణేష్, చంద్రకాంత్, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి: సభనువిజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు ముషీరాబాద్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలను అనుగుణంగా ప్రతికాలనీ, బస్తీ నుంచి నాయకులు కార్యకర్తలు, అభిమానులు సభకు తరలి రావడానికి ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు.

పెద్ద ఎత్తున తరలి రావాలి

అడ్డగుట్ట: వరంగల్ సభను విజయవంతం చేయాలని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి పిలుపునిచ్చారు. సభ గోడ పోస్టర్‌ను శుక్రవారం అడ్డగుట్టలోని పలు ప్రాంతాల్లో గోడలకు పార్టీ శ్రేణులతో కలిసి అతికించారు. బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, వసంత, మోహన్, రామప్పచారి, నర్సింగ్, దేవయ్య, అల్లాబక్షు, శంకర్, నిఖిల్ పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి ఉద్యమకారులు

బన్సీలాల్‌పేట్: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని కోరుతూ బోయిగూడలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వద్ద బన్సీలాల్‌పేట్ డివిజన్ తెలంగాణ ఉద్యమకారులు ప్రతిజ్ఞ చేశారు. సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రూపొందించిన చలో వరంగల్ పోస్టర్లను గోడలకు అతికించి, ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్‌శంకర్, యస్.రాజేందర్, దేశపాక శ్రీనివాస్, నాగభుషణం, కుషాల్, దేవేందర్, రమేష్, రాజుయాదవ్, అనంద్, రాజుకుమార్, శంకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, కుమార్‌యాదవ్, అనిల్, నర్సింహ, హరిబాబు, గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ప్రతిజ్ఞ

రజతోత్సవ సభ పోస్టర్‌ను గోడకు అతికిస్తున్న కార్పొరేటర్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేత గజ్జెల నాగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ ప్రీ పీహెచ్‌డీ (పీహెచ్‌డీ కోర్స్ వర్క్) పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ సాంకేతిక కారణాల రీత్యా వాయిదా వేసుకున్నట్లు వివరించారు. పరీక్షలను తిరిగి నిర్వహించబోయే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని పోస్ట్ ఎంఎస్సీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

తిరుమలగిరిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

బొల్లారం, ఏప్రిల్ 25:కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి పెద్ద కమేలా బస్తీలో శుక్రవారం బోర్డు మాజీ సభ్యులు భాగ్య శ్రీ శ్యాం కుమార్, మల్లా రెడ్డి దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డయాబెటిస్, బీపీ, థైరాయిడ్, మోకాళ్ళ నొప్పులు, అస్తమా, మైగ్రేన్ వంటి రోగాలకు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రుక్మయ్య, చిన్నన్న, రాజి రెడ్డి, ఉమేష్, వినోద్, రాకేష్, లక్ష్మీపతి, నందకుమార్, పద్మావతి, శివాని, లావణ్య పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

క్రికెట్ మ్యాచ్ ప్రారంభిస్తున్న బీఎస్ఎన్ఎల్ హైదరాబాద్ బీఏ పీజీఎం చంద్రశేఖర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 25: క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి బీఎస్ఎన్ఎల్ హైదరాబాద్ బీ ఏ పీజీఎం ఎం.చంద్రశేఖర్ అన్నారు. బీఎస్ఎన్ఎల్, హైదరాబాద్, బీ ఏ ఆధ్వర్యంలో ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ను సరోజినీ క్రికెట్ గ్రౌండ్స్‌లో నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ ప్రారంభించి చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రతినిత్యం తమ విధుల్లో బిజీబిజీగా ఉంటారని. వారిలో ఉత్తేజను నింపడానికి ఇలాంటి పోటీలు దోహద పడతాయన్నారు. ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహాకవి నండూరి రామకృష్ణమాచార్య జయంతి సభ

జయంతి పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కె.సాగర్‌రావు, ఆచార్య ఫణీంద్ర, ఆత్మకూరి గాంధీ

చిక్కడపల్లి, ఏప్రిల్ 25: నవ్య సాహితీ సమితి, డా.నండూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం సంయుక్తాధ్వర్యంలో మహాకవి రామకృష్ణమాచార్య 105వ జయంతి సభను 29న శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహక సంస్థల ప్రతినిధులు ఆచార్య ఫణీంద్ర, మంకాల లక్ష్మీ మానస తెలిపారు. సంబంధిత పోస్టర్‌ను గురువారం చిక్కడపల్లిలోని నవ్య సాహితీ సమితి కార్యాలయంలో రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం అధ్యక్షులు కె. సాగర్‌రావు, సాహిత్యపీఠం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నండూరి వారి పుత్రులు ఆత్మకూరి గాంధీ, నండూరి గోవిందరాజు, నవ్య సాహితీ సమితి సమన్వయకర్త వేమరాజు విజయ కుమార్ పాల్గొన్నారు.

లాంగ్వేజెస్ జవాబు పత్రాల నకలు కోసం దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపరుకు రూ.10,000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నర్సింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 25: ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సికింద్రాబాద్, గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న వంద మంది నర్సింగ్ విద్యార్థులకు అపోలో మెడ్ స్కిల్స్ సంస్థ సర్టిఫికెట్లను అందజేసింది. శుక్రవారం న్యూబోయగూడాలోని నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అపోలో మెడ్ స్కిల్స్ జాతీయ ప్రోగ్రామ్స్ హెడ్ వద్ది రాజు వంశీకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నర్సుల నైపుణ్యాభివృద్ధి, మెరుగైన ఆరోగ్య సంరక్షణ లో తమ సంస్థ వారికి శిక్షణ అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సికింద్రాబాద్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె.రేణుకాదేవి, గాంధీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అరుణ, అపోలో మెడ్ స్కిల్స్ ప్రతినిధులు జాగృతి, మమత హాజరయ్యారు.

ఓయూలో ఘనంగా ఫౌండేషన్ డే వాక్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ 108వ ఆవిర్భావ దినోత్సవానికి వర్సిటీ సిద్ధమైంది. ఈ నెల 26న జరగనున్న ఆవిర్భావ వేడుకలకు ప్రారంభసూచికగా ఫౌండేషన్ డే వాక్ శుక్రవారం నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ఇంజినీరింగ్ కళాశాల వరకు రెండు కిలోమీటర్ల మేర జరిగిన వాక్‌లో ఓయూ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వాక్‌ను ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. వాక్ ముగిసిన అనంతరం ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పహల్గాం ఉగ్ర దాడిలో అసువులు బాసిన వారికి నివాళులర్పించారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వ్యాధులు-నివారణ చర్యల పై అవగాహన ర్యాలీ

కంటోన్మెంట్ పీహెచ్‌సీలో ర్యాలీ నిర్వహించిన వైద్యులు నాగార్జున, సూపర్ వైజర్ జయాకర్ జేమ్స్, వైద్య సిబ్బంది

ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బొల్లారం, ఏప్రిల్ 25: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దోమల ద్వారా వచ్చే వ్యాధులు–నివారణ చర్యలపై కంటోన్మెంట్ బొల్లారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. వైద్యులు నాగార్జున, మలేరియా విభాగం సూపర్వైజర్ జయకర్ జేమ్స్ మాట్లాడుతూ దోమలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రేమ, సుందరి, పద్మ, బాలమణి, లక్ష్మి, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ అందరి బాధ్యత

బన్సీలాల్‌పేట్: మలేరియా వ్యాధి నుండి కాపాడుకోవడం, దోమలను నివారించడంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఏఈ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం న్యూ బోయిగూడా ఐడీహెచ్‌కాలనీ ఆరోగ్య కేంద్రం వద్ద నుండి ఎంటమాలజీ విభాగం నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఇళ్లల్లో నీరు నిలవాలని ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. బోయిగూడ ఆరోగ్య కేంద్రం వద్ద సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఎంటమాలజీ సూపర్ వైజర్లు రాజేందర్‌రెడ్డి, రాజు, భూమేష్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

కవాడిగూడ: మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్, భోలక్‌పూర్, బైబిల్ హౌజ్ ప్రభుత్వ పట్టణ ప్రాథమికకారోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు. వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బంది ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ భోలక్‌పూర్, రంగానగర్, భరత్‌నగర్, శివాలయం వీధి తదితర బస్తీలలో ర్యాలీలు నిర్వహించారు. మలేరియా వ్యాధిపట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల పీహెచ్ఎన్‌లు వనిత, కళావతి, ఫెల్లీస్‌లు మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్‌లు, ఏఎన్ఎంలు లక్ష్మీబాయి, విజయకుమారి, రత్నమాల, సునీత, సంతోషిణి, అనురాధ, యాదమ్మ, లత, శీలా, తదితర మలేరియా సిబ్బంది, ఆశావర్కర్లు ర్యాలీలో పాల్గొన్నారు.

కవాడిగూడ: అవగాహన ర్యాలీలో వైద్యులు, సిబ్బంది

ఉగ్రదాడి మృతులకు నివాళి..

నివాళులర్పిస్తున్న కళా జనార్దన మూర్తి

లాలాగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు హశమ్

ముషీరాబాద్ ఏప్రిల్ 25: త్యాగరాయ గాన సభ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మూ కశ్మీర్ లోని పహాల్గాం ఉగ్ర దాడి లో మృతి చెందిన పర్యాటకులకు నివాళి గా కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి, మల్లం రమేష్, ప్రముఖ గాయకులు త్రినాథ రావు., రామ సుబ్రహ్మణ్యం, రవి మన్యు, మోహన్ గాంధీ, సతీష్ చౌదరి, రాఘవేంద్ర, అబ్బాస్ ,సాయి ఐష,సునీత, అశోక్ యాదవ్, డి జె.బాబు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

అడ్డగుట్ట: పహల్గంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని లాలాగూడ మైనారిటీ నాయకుడు ఎంఏ హశమ్ అన్నారు. ఉగ్ర దాడికి వ్యతిరేకంగా శుక్రవారం శాంతినగర్ నుంచి లాలాగూడ బడి మసీదు వరకు జాతీయ జెండాలు పట్టుకొని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు. హశమ్ మాట్లాడుతూ ఉగ్రదాడి చాలా బాధాకరమని, అమాయకులు బలయ్యారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో మైనార్టీ నాయకులు ఎంఏ పయిమ్ పర్వేజ్, ఆరిఫ్, అక్తర్, కోటి పాల్గొన్నారు.

సత్య సాయి ఆరాధన మహోత్సవాలు

ఉస్మానియా యూనివర్సిటీ: సత్య సాయిబాబా ఆరాధనా మహోత్సవాలను తార్నాకలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 150 ఆటోలకు స్వామివారి స్టిక్కర్లను అంటించి, ఆటో ఓనర్లకు అమృత కలశము, స్వామివారి చిత్రపటాలను అందించారు. తార్నాక, వెంకటేశ్వర స్వామి గుడి, రైల్వే క్వార్టర్స్, మంగాపురం కాలనీ తదితర ప్రాంతాల్లో మజ్జిగను పంపిణీ చేశారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఏప్రిల్ 25: టీఎస్ ఎస్ పిడిపిఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కెవి 6 నంబర్ ఎక్స్ రోడ్, బౌద్ధ నగర్, బసంత్‌కాలనీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అజాంబాద్ ఏడీఈ నాగేశ్వర రావు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 8.30 వరకు 6 నంబర్ ఎక్స్ రోడ్ ఫీడర్ పరిధిలోని గోల్నాక చర్చ్, అశోక్ నగర్, తిలక్ నగర్, 6 నంబర్ కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు. ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు బౌద్ధ నగర్ ఫీడర్ పరిధిలోని కౌసర్ మసీద్, బిజెపి ఆఫీస్, వారసిగూడ, మోర్ సూపర్ మార్కెట్, బౌద్ధనగర్, వసంత కాలనీ, లింగంపల్లి, వైశ్య హాస్టల్, జైన్ మందిర్, కాచిగూడ ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

తరగతులకు తగిన సామర్థ్యాలను అందించాలి

అడ్డగుట్ట: హైదరాబాద్ జిల్లా తల్లుల సంఘం సమావేశాన్ని ఎంవీ ఫౌండేషన్ బాలికల వసతి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. తల్లుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తరగతికి తగ్గ సామర్థ్యాలను విద్యార్థులలో పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పలు ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు ఉంటే ఆయాలు లేరని, ఆయాలు ఉంటే టీచర్లు లేరని, తద్వారా చిన్నారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారు సమావేశంలో చర్చించారు. సదరు విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాల్య వివాహాలను నియంత్రించాలని పేర్కొన్నారు. ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకటరెడ్డి, కోఆర్డినేటర్ ఏవీఎం స్వామి, తల్లుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, శోభ, లలిత, కవిత, విజయ పాల్గొన్నారు.